క్లుప్తంగా

ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి

కైకలూరు: ప్రజలు ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని ఎమ్మెల్యే డీఎన్నార్ అన్నారు. కలిదిండి మండలం పెదపుట్లపూడిలో బుధవారం నిర్వహించిన రామలక్ష్మణ సమేత ఆంజనేయ విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై ప్రత్యేక పూజలు చేశారు. రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ నంబూరి శ్రీదేవి, వ్యవసాయ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ఐనాల బ్రహ్మాజీ, వైస్ ఎంపీపీ కూనంపూడి కనక దుర్గారాణి, సర్పంచ్ మోకా రామకృష్ణ, వి.రాధాకృష్ణ, రామకృష్ణ పాల్గొన్నారు.

అరకు విహార యాత్రకు ప్రత్యేక బస్సులు

గుడివాడటౌన్: అరకు వ్యాలీ విహార యాత్రకు ఏపీఎస్ ఆర్టీసీ గుడివాడ డిపో స్పెషల్ బస్సులు నడుపుతున్నట్లు డిపో మేనేజర్ జి రాజేష్‌కుమార్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈనెల 26న బస్సు బయలుదేరుతుందన్నారు. తుని, నర్సీపట్నం, లంబసింగి, పాడేరు, అరకు, విశాఖపట్నం తదితర ప్రాంతాలను సందర్శించి ఈనెల 29వ తేదీ ఉదయం 6 గంటలకు తిరిగి బస్సు గుడివాడ చేరుకుంటుందన్నారు. 27 ఉదయం లంబసింగి, కొత్తపల్లి వాటర్‌ఫాల్స్, పాడేరు, మోదుకొండమ్మ దేవాలయం, చాపారయి వాటర్‌ఫాల్స్, అరకు పద్మపురం గార్డెన్స్, 28న అరకు ట్రైబల్ మ్యూజియం, కాఫీ మ్యూజియం తదితర ప్రాంతాల్లో పర్యటిస్తుందన్నారు. బస్సు చార్జి సూపర్ లగ్జరీ రూ 2,500, ఏసీ ఇంద్ర బస్సు రూ.3,500గా నిర్ణయించామన్నారు. వివరాలకు 73829 03299, 91771 01904 నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వీరాంజనేయుని హుండీ ఆదాయం రూ.8.50 లక్షలు

పామర్రు: ఉంగ్రపూడి - పోలవరం అడ్డరోడ్డు వద్ద ఉన్న శ్రీవీరాంజనేయస్వామి ఆలయ హుండీ ఆదాయం రూ.8,50,562లు వచ్చినట్లు ఈవో ఎల్.సత్యవతి తెలిపారు. ఆలయ ప్రాంగణంలో బుధవారం హుండీల్లోని కానుకలను లెక్కించారు. ఈవో మాట్లాడుతూ.. దేవదాయ ధర్మదాయశాఖ ఇన్‌స్పెక్టర్ సుధాకర్ సమక్షంలో హుండీలను లెక్కించామన్నారు. రెండు నెలల 10 రోజులకు ఈ ఆదాయం వచ్చిందని చెప్పారు. ఆలయ కమిటీ చైర్మన్ మట్టా పూర్ణచంద్రరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో చేపట్టిన లెక్కింపులో అర్చకుడు అగ్నిహోత్రం రామాచార్యులు, ఆలయ సిబ్బంది శేఖర్, భక్తులు పాల్గొన్నారు.

సంక్షేమ సారథులు.. వలంటీర్లు

- ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్
- ఉత్సాహంగా వలంటీర్లకు వందనం



భూషణగుళ్లలో వలంటీర్లను సన్మానిస్తున్న ఎమ్మెల్యే కైలే, నాయకులు

భూషణగుళ్ల(పెదపారుపూడి): సంక్షేమ పథకాలను పేదల వద్దకు చేర్చటంలో కీలక పాత్ర పోషిస్తున్న గ్రామ వలంటీర్లు సంక్షేమ సారథులని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండలంలోని భూషణగుళ్ల, పాములపాడు, మోపర్రు సచివాలయాల పరిధిలోని వలంటీర్లకు బుధవారం సాయంత్రం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వలంటీర్లకు ఎమ్మెల్యే పురస్కారాలను అందజేసి, సత్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా పని చేస్తున్న వలంటీర్ల సేవలు మరువలేవన్నారు. వలంటీర్లు చిత్తశుద్ధితో పని చేస్తుండడంతో ప్రభుత్వానికి, తమకు మంచి పేరు వచ్చిందన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన వలంటీర్ల వ్యవస్థ దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ గోగం సురేష్, జెడ్పీటీసీ సభ్యురాలు మండవ దేదీప్య, ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి, తహసీల్దార్ వి.నాగభూషణం, మండల సచివాలయాల కన్వీనర్ జాజుల చిన్నారి, మాజీ జెడ్పీటీసీ మూల్పూరి హరీష, పామర్రు మార్కెట్ యార్డు డైరెక్టర్లు గోళ్ల వెంకటేశ్వరరావు, చేబ్రోలు సుజాత, సర్పంచ్‌లు జువ్వనపూడి రాజు, ప్రత్తిపాటి హర్షవర్ధన్, నాగదేశి సుబ్రహ్మణ్యం, గోళ్ల సోమేశ్వరరావు, జాపల్లి రాజేశ్వరి, పంచాయతీ కార్యదర్శులు చైతన్య శ్రీనివాస్, సాగరరాణి పాల్గొన్నారు.

సేవ అనే పదాన్ని మరవరాదు..

మంత్రిపాలెం(మొవ్వ): వలంటీర్లు సేవ అనే పదాన్ని మరవరాదని ఎమ్మెల్యే కైలే తెలిపారు. మొవ్వ మండలం మంత్రిపాలెం, నిడుమోలు గ్రామాల్లో వలంటీర్లకు వందనం కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. వలంటీర్లకు ప్రశంసా పత్రాలను అందచేసి సత్కరించారు. ఎంపీడీవో జి.సుధాప్రవీణ్ అధ్యక్షతన జరిగిన సమావేశాల్లో ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ.. ప్రభుత్వ పథకాలను ప్రజలకు మరింత చేరువ చేయాలన్నారు. కార్యక్రమాల్లో జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, ఎంపీపీ కొండేటి ఇందిర, సర్పంచ్‌లు మంది కృష్ణ, కొమరగిరి అంజిలి, ఎంపీటీసీలు కె.శ్రీలక్ష్మి, డొక్కు వెంకటేశ్వరరావు, సచివాలయ అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిదర్శనం వైఎస్సార్ సీపీ పాలన



కైకలూరులో నూతన భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే డీఎన్నార్

కైకలూరు: వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి కంటికి కనిపిస్తోందని ఎమ్మెల్యే దూలం నాగేశ్వరరావు(డీఎన్నార్) అన్నారు. కైకలూరు పంచాయతీ పరిధిలోని పలు ప్రారంభ కార్యక్రమాల్లో ఆయన బుధవారం హాజరయ్యారు. సంతమార్కెట్‌లో రూ.10 లక్షలతో మత్స్యకారుల చేపల విక్రయ షెడ్డు, రూ.75 లక్షలతో షాపింగ్ కాంప్లెక్సు, అదే విధంగా జగనన్న గ్రీన్‌విలేజ్‌లో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయతీ దుకాణాల సముదాయాల ప్రారంభ శిలాఫలాకాలను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. పంచాయతీ సభ్యుల కృషిని అభినందించారు. చేపడుతున్న పనులు అభివృద్ధికి నిదర్శనమన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ అడవి వెంకట కృష్ణ, సర్పంచ్ దానం మేరీ నవరత్నకుమారి, వైస్ ఎంపీపీ మహమ్మద్ జహీర్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు భట్రాజు శివాజీ, సర్పంచ్‌ల ఫోరమ్ అధ్యక్షుడు చెరుకువాడ బలరామరాజు, దండే రవిప్రకాష్, మీగడ వెంకట సత్యనారాయణ, బోడావుల వెంకటప్పయ్య, తులసి పూర్ణ, షేక్ హుస్సేన్, గంగుల శ్రీరామమూర్తి, గంగుల రాజేంద్రప్రసాద్, పోలవరపు శ్రీనివాసరావు, అబ్దుల్ హమీద్, పంచాయతీ సెక్రటరీ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సీఎం వైఎస్ జగన్‌తో పేదల కలలు సాకారం



ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్న ఎమ్మెల్యే కైలే, ప్రజాప్రతినిధులు

మంత్రిపాలెం(మొవ్వ): రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలనతోనే పేదల కలలు సాకరమవుతున్నాయని ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ అన్నారు. మండల పరిధిలోని మంత్రిపాలెం గ్రామంలో బుధవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మండుటెండను సైతం లెక్కచేయకుండా ఎమ్మెల్యే కైలే, ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులతో కలిసి నిర్వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ.. ఆయా కుటుంబాలకు ఏ మేరకు లబ్ధి చేకూరిందో వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ.. పార్టీలకు, కుల మతాలకతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను నేరుగా ఇంటి ముంగిట అందిస్తున్న ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి చెందిందన్నారు. రాష్ట్రంలో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసి, ప్రజాదరణ పొందిన ఏకైక ప్రభుత్వం వైఎస్సార్‌సీపీ ప్రభుత్వమే అన్నారు. తన దృష్టికి తీసుకువచ్చిన సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కొండేటి ఇందిర, జెడ్పీటీసీ రాజులపాటి పార్వతి, గ్రామ సర్పంచ్ పంది కృష్ణ, ఎంపీటీసీ కె.శ్రీలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు రాజులపాటి రాఘవరావు, వైస్ ఎంపీపీ కందుల వెంకట కోటేశ్వరరావు, తహసీల్దార్ సీహెచ్ వీరాంజనేయులు, ఎంపీడీవో జి.సుధాప్రవీణ్, సచివాలయ మండల కన్వీనర్ సమ్మెట ఆంజనేయులు, వైస్ సర్పంచ్ కె.లక్ష్మయ్య, గ్రామ కన్వీనర్ చిలుకోటి కోటయ్య, ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, కార్యకర్తలు పాల్గొన్నారు.

క్రీడలు సమైక్యతకు దోహదం



విజేత జట్లతో ఎంపీపీ రామిశెట్టి, దూలం శ్యామ్

ముదినేపల్లిరూరల్: క్రీడలు మానసికోల్లాసంతో పాటు వివిధ వర్గాల మధ్య సమైక్యతకు దోహదం చేస్తాయని ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నియోజకవర్గ నేత దూలం వీరశ్యామ్ ఫణికుమార్ అన్నారు. ముదినేపల్లిలో నిర్వహించిన డీఎన్నార్ ప్రీమియర్ క్రికెట్ లీగ్-టెన్నిస్‌బాల్ టోర్నమెంట్ మంగళవారం ముగిసింది. ఈ సందర్భంగా విజేత జట్లకు ఎంపీపీ, దూలం ఫణి మంగళవారం రాత్రి బహుమతులు అందజేశారు. సిరీస్‌లో మొదటి బహుమతి పొందిన కలిదిండి డీఎన్నార్ టీమ్‌కు రూ.50 వేలు అందజేశారు. మిగతా టీమ్‌లు వరుసగా సింగరాయపాలెం లోక్‌నాథ్‌సింగ్ టీమ్‌కు రూ.30 వేలు, వడ్లమన్నాడు చందు టీమ్‌కు రూ.20 వేలు, ముదినేపల్లి సతీష్ టీమ్‌కు రూ.10వేలు అందజేశారు. మ్యాన్ ఆఫ్‌ది సిరీస్‌గా జి.రాంబాబుకు రూ.10 వేలు, బెస్ట్ బ్యాట్స్‌మ్యాన్‌గా వడాలి టీమ్‌కు చెందిన గోపాల్‌కు రూ.5 వేలు, బెస్ట్ బౌలర్‌గా సింగరాయపాలెం టీమ్‌కు చెందిన అశోక్‌కు రూ.5 వేలు, బెస్ట్ ఫీల్డర్‌గా వడాలి టీమ్‌కు చెందిన భార్గవ్‌కు రూ.5 వేలు అందజేసి విజేత జట్లను అభినందించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రాచూరి రాధా, ఎస్ఐ షణ్ముఖసాయి వైఎస్సార్ సీపీ మండల శాఖ అధ్యక్షుడు మోత్రు ఏసుబాబు, నాయకులు కోమటి విష్ణువర్ధన్, ఈడే వెంకటేశ్వరరావు, పల్లి శ్రీధర్, గూడపాటి వరప్రసాద్, సాక్షి సాయిబాబు, దివి సతీష్, కొల్లా నాని, పేర్ని పృథ్వీ, సిరీస్ కమిటీ సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

మొవ్వలో టీ - 10 క్రికెట్ టోర్నీ ప్రారంభం

మొవ్వ: యువతలో క్రీడా స్ఫూర్తి పెంపొందించడంతో పాటు మానసిక ఒత్తిళ్లను దూరం చేయటానికి క్రీడలు ఎంతగానో ఉపయోగపడతాయని కూచిపూడి ఎస్ఐ డి.సందీప్ తెలిపారు. మండల కేంద్రం మొవ్వ గ్రామంలోని శ్రీ మండవ కనకయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మొవ్వ టీ 10 క్రికెట్ టోర్నీని ఎస్ఐ సందీప్, పాఠశాల హెచ్ఎం ఎన్వీ శ్రీధర్‌తో కలిసి బుధవారం ప్రారంభించారు.నిర్వాహకులు చందోలు చంటి, మణిలాల్‌ను ఘనంగా సత్కరించారు.

జూలై చివరి నాటికి ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయాలి



గుడివాడరూరల్/గుడివాడటౌన్: గుడివాడ డివిజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ఇళ్ల నిర్మాణాలను జూలై చివరి నాటికి పూర్తి చేసేలా గృహ నిర్మాణశాఖ అధికారులు, సిబ్బంది కృషి చేయాలని డివిజనల్ గృహ నిర్మాణశాఖ డెప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ ఎం.రామోజీనాయక్ పేర్కొన్నారు. స్థానిక గృహనిర్మాణశాఖ కార్యాలయం వద్ద బుధవారం డివిజన్‌లోని గృహ నిర్మాణశాఖ అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. తొలుత గుడివాడ డివిజన్‌లోని వివిధ మండలాల్లో ఇళ్ల నిర్మాణాలు ఏ దశలో ఉన్నాయో సంబంధిత మండలాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. విధి నిర్వహణలో ఎవరైనా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారిపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో డివిజన్‌లోని అన్ని మండలాల గృహ నిర్మాణశాఖ అధికారులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న వేసవి శిక్షణ తరగతులు



గుడివాడలో శిక్షణ ఇస్తున్న ఉపాధ్యాయుడు

గుడివాడటౌన్: స్థానిక షా గులాబ్‌చంద్ ప్రథమ శ్రేణి గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణ తరగతుల్లో భాగంగా బుధవారం విద్యార్థులకు చిత్రలేఖనంపై శిక్షణ తరగతులు నిర్వహించారు. డ్రాయింగ్ టీచర్ డి.శ్రీనివాసరావు చిన్నారులకు చిత్రలేఖనంపై నైపుణ్యాలను ప్రయోగాత్మకంగా వివరించారు. గ్రంథాలయ ఉద్యోగులు టి.ప్రవల్లిక, వి.సునీత పాల్గొన్నారు.

తెలుగు సామెతలపై అవగాహన

పామర్రు(జమీగొల్వేపల్లి): తెలుగు సామెతలు, పొడుపు కథలతో చిన్నారుల్లో సృజనాత్మకత పెరుగుతుందని మహిళా మండలి అధ్యక్షురాలు గుమ్మడి ఉషా దేవి అన్నారు. జమీగొల్వేపల్లిలోని గ్రంథాలయంలో బుధవారం విద్యార్థులకు పొడుపు కథలు-తెలుగు సామెతలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రంథాలయ అధికారి వి.నాగసురేష్, స్థానికురాలు పాటిబండ పద్మావతి, గ్రంథాలయ పాఠకులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు. పామర్రులోని గ్రంథాలయంలో శిక్షణ తరగతులు నిర్వహించామని అధికారి ఝాన్సీరాణి తెలిపారు.

భాషా నైపుణ్యం కలిగి ఉండాలి

మండవల్లి: పిల్లలకు తెలుగు నీతి కథలు, భాషా నైపుణ్యం, మంచి అలవాట్లు విలువలను నేర్పడానికి ఎంతో ఉపయోగపడతాయని తెలుగు ఉపాధ్యాయురాలు లంకపల్లి దుర్గాజ్యోతి అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయం వేసవి విజ్ఞాన శిబిరంలో బుధవారం 17వ రోజు పాల్గొని విద్యార్థులకు పంచతంత్ర తెలుగు కథలు, చదివించి బోధించారు. గ్రంథాలయ అధికారి షేక్ పర్వీనతో కలిసి కథల్లోని నీతిని విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలల్లో చదవడం మాకిష్టం

ముదినేపల్లి రూరల్: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల్లో చదవడం మాకిష్టం(వి లవ్ రీడింగ్) కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉదయమే పాఠశాలల తరగతి గదుల్లో పుస్తక పఠన కార్యక్రమానికి ఉపక్రమించారు. కోడూరు ప్రాథమికోన్నత పాఠశాల, పేరూరు, పెదగొన్నూరు, వడాలి తదితర పాఠశాలల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

క్రికెట్ టోర్నీ విజేతలకు బహుమతుల ప్రదానం



విజేతలతో నిర్వాహకులు

గుడివాడరూరల్: మండల పరిధిలోని బిళ్లపాడు గ్రామంలో నెల రోజులుగా జరుగుతున్న జిల్లా స్థాయి క్రికెట్ పోటీలు ముగిశాయి. బుధవారం నిర్వహించిన ముగింపు సభలో విజేతలకు బహుమతులు అందజేశారు. విజేతలుగా నిలిచిన చాంపియన్ సీసీ జట్టు(గుడివాడ)కు షీల్డ్‌తో పాటు రూ.20 వేల నగదు, రన్నర్స్‌గా నిలిచిన బిళ్లపాడు స్ట్రోమ్స్ జట్టుకు షీల్డ్, రూ.15 వేలను వైఎస్సార్ సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు మెరుగుమాల కాళీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నెల రోజులుగా నిర్వహిస్తున్న ఈ క్రికెట్ పోటీల్లో 50 జట్లు పాల్గొన్నాయన్నారు. కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను, పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

క్రికెట్ విజేతలకు అభినందనలు



సాధించిన కప్‌తో క్రీడాకారులు, నాయకులు

గుడివాడటౌన్: భీమవరం రెల్లి సంఘం ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణా ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీల్లో విజేతలుగా గెలిసిన గుడివాడ జట్టును వైఎస్సార్‌సీపీ నాయకులు బుధవారం అభినందించారు. నాయకులు మాట్లాడుతూ.. మొత్తం 44 జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో గుడివాడ రాజ్ సీసీ క్రికెట్ జట్టు విజేతలుగా నిలవడం పట్టణానికి గర్వకారణమన్నారు. ఈ జట్టు మరిన్ని విజయాలు సాధించాలని వారికి తాము అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు వల్లూరిపల్లి సుధాకర్, కె.ఆంజనేయ ప్రసాద్, టి.నాగరాజు, చుండూరి శేఖర్, క్రీడాకారులు పాల్గొన్నారు.

అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి



శంకుస్థాపన చేస్తున్న గొర్ల శ్రీను

గుడివాడటౌన్: స్థానిక ఎమ్మెల్యే కొడాలి శ్రీవెంకటేశ్వరరావు(నాని) చొరవతో పట్టణంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి కృషి చేస్తామని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు గొర్ల శ్రీను అన్నారు. స్థానిక సత్యనారాయణపురంలో బుధవారం 15వ ఆర్థిక సంఘం నిధులతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా ప్రజలు ఈ ప్రాంతంలో సీసీ రోడ్డు అవసరమని ఎమ్మెల్యే కొడాలి నాని దృష్టికి తీసుకురాగా తక్షణమే రూ.13.60 లక్షల నిధులు మంజూరు చేయించగా పనులను ప్రారంభిస్తున్నామన్నారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు పళ్లపోతు శ్రీనివాసరావు, కె.హరిప్రసాద్, ఎస్.సన్యాసిరావు, జె.జయరామ్, దండమూడి సీతారామస్వామి, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాలతో నాడు - నేడు పనులు చేపట్టాలి

గుడివాడరూరల్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన నాడు-నేడు కార్యక్రమం ద్వారా చేపట్టిన పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఎంపీపీ గద్దే పుష్పరాణి పేర్కొన్నారు. మండల పరిధిలోని బొమ్ములూరు గ్రామంలో ఉన్న ఎంపీయూపీఎస్ పాఠశాలలో రూ.38 లక్షల వ్యయంతో జరుగుతున్న నాడు-నేడు పనులను ఎంపీడీవో అనగాని వెంకటరమణతో కలసి బుధవారం పరిశీలించారు. పనులు జరిగే విధాన్ని పరిశీలించి కాంట్రాక్టర్‌కు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.శ్రీనివాసరావు, ఇంజినీరింగ్ అసిస్టెంట్ టి.ధనాంజనేయులు, సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణపై అవగాహన అవసరం

గుడివాడరూరల్: పర్యావరణ పరిరక్షణపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని ఎంపీడీవో అనగాని వెంకటరమణ పేర్కొన్నారు. మండల పరిధిలోని మల్లాయపాలెం రైల్వేగేటు వద్ద బుధవారం వాహనదారులు, ప్రజలకు మిషన్‌లైఫ్ కార్యక్రమంలో భాగంగా పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వేగేటు పడిన సమయంలో వాహనాల ఇంజన్లు ఆపివేయడం వలన ఇంధనం పొదుపుతో పాటు వాతావరణంలో వేడి తగ్గుతుందన్నారు. చెట్లను పెంచడం వల్ల పర్యావరణానికి దోహదపడుతుందని చెప్పారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డీ దేవరపల్లి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శులు హరికృష్ణ, జనార్దనరావు, సచివాలయ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

చురుగ్గా ఉపాధి హామీ పనులు

పామర్రు: ఉపాధి పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని ఎన్ఆర్ఈజీఎస్ ఏపీవో పొలురాజు అన్నారు. స్థానిక పామర్రు టౌన్‌లో నిర్వహిస్తున్న పంట బోదె పూడిక తీత పనులను ఆయన శనివారం పరిశీలించారు. వేసవి నేపథ్యంలో కూలీలకు తాగునీటికి, పట్టాలకు నగదు చెల్లింపులు చేస్తున్నామన్నారు. మండల పరిధిలోని 25 గ్రామ పంచాయతీల్లో 5,200 మంది ఉపాధి కూలీలు పనుల్లో పాల్గొన్నామని చెప్పారు. ఫీల్డ్ అసిస్టెంట్‌లు, మేట్లు, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

సర్పంచ్‌లకు అవగాహన సదస్సు

మండవల్లి: మండవల్లి ఎంపీడీఓ కార్యాలయంలో జూన్ 5వ తేదీ వరకు చేపట్టిన పర్యావరణ పక్షోత్సవాల నిర్వహణలో భాగంగా ప్రజాప్రతినిధులు సర్పంచ్‌లు, వార్డు సభ్యులకు బుధవారం వర్క్‌షాపులో ఇన్‌చార్జి ఎంపీడీఓ బి.ఆనందబాబు అవగాహన కల్పించారు. భైరవపట్నం గ్రామంలోని పంచాయతీ కార్యాలయంలో ఆధార్ క్యాంపు చేపట్టారు. కార్యదర్శి కె.ప్రభాకరరావు పాల్గొన్నారు.

వైభవంగా స్వామివారి ఊరేగింపు

మండవల్లి: మండలంలోని అల్లినగరం గ్రామంలో శ్రీ రుక్మిణి సత్యభామ సమేత శ్రీ రాజగోపాలస్వామి కల్యాణోత్సవం ముగిసిన సందర్భంగా బుధవారం రాత్రి గ్రామంలో స్వామివారి వైభవంగా ఊరేగింపు నిర్వహించారు. ఇళ్ల వద్దకు వచ్చిన స్వామి వారిని భక్తులు దర్శించుకుని మొక్కుబడులు చెల్లించుకున్నారు.

కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

తోట్లవల్లూరు: వైఎస్సార్ కంటి వెలుగు శిబిరాలను అవ్వా,తాతలు సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు జొన్నల రామ్మోహన్‌రెడ్డి సూచించారు. మండలంలోని దేవరపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో డాక్టర్ వైఎస్సార్ కంటి వెలుగు వైద్య శిబిరం బుధవారం జరిగింది. ఆప్తాల్మిక్ ఆఫీసర్ వీవీ రాజేష్‌కుమార్ వృద్ధులకు కంటి పరీక్షలు నిర్వహించారు. సర్పంచ్ మరీదు వెంకటేశ్వరరావు, సీహెచ్ఓ సోనిక, ఎంపీహెచ్ఈఓ మాణిక్యం, ఎంపీహెచ్ఏ నందీశ్వరరావు, ఏఎన్ఎం రాజేశ్వరి, ఆశ కార్యకర్తలు అరుణ, సలోమి పాల్గొన్నారు.

పేదలకు సత్వర న్యాయం అందించేందుకు కృషి

పామర్రు: పేద ప్రజలకు సత్వర న్యాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్‌గా ఎంపికైన జి.కల్పనామృతం తెలిపారు. పామర్రు గ్రామానికి చెందిన ఈమె గుడివాడ జూనియర్ సివిల్ కోర్టులో న్యాయవాదిగా విధులు నిర్వహిస్తున్నారు. ఎమ్మెల్యేలు కొడాలి నాని, కైలే అనిల్‌కుమార్‌లను కలిసి కల్పనామృతం కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కైలే మాట్లాడుతూ.. పేదలకు అవసరమైన న్యాయ సహాయం అందించాలని కోరారు. కల్పనామృతం దంపతులను ఎమ్మెల్యే సత్కరించారు. తన నియమకానికి కృషి చేసిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు దోహదం

గుడివాడటౌన్: శాంతి భద్రతల పరిరక్షణకు సీసీ కెమెరాలు దోహదపడతాయని టూటౌన్ సీఐ తులసీధర్ అన్నారు. స్థానిక కాశర్లవీధిలో సిరిపల్లి చంద్రశేఖర్, మానం ఫణికుమార్, గణపతి కొండలరావు, తోట తిరుమలరావు, గాంధీ, గోపిల వితరణలతో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను బుధవారం ఆయన ప్రారంభించారు. జిల్లా ఎస్పీ జాషువా ఆదేశాల మేరకు పట్టణంలోని పలు ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయడానికి దాతలను సన్నద్ధం చేస్తున్నామన్నారు. అనంతరం దాతలను సీఐ అభినందించారు.

కొత్తపల్లిలో మజ్జిగ పంపిణీ

ముదినేపల్లిరూరల్: మండలంలోని వణుదుర్రు శివారు కొత్తపల్లి సెంటర్‌లోని దాసాంజనేయస్వామి చలివేంద్రంలో బుధవారం మజ్జిగ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన సుధాబత్తుల బాలకృష్ణ, హరీష దంపతుల ఆర్థిక సాయంతో అందజేశారు. ప్రతి వారం దాతల సాయంతో వాహనదారులు, ప్రయాణికులకు మజ్జిగ పంపిణీ చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ముదినేపల్లి పోలీసుస్టేషన్ వద్ద సిబ్బంది ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న చలివేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు.